# 'మోర్' వ్యాపార విస్తృతికి చర్యలు




మాట్లాడుతున్న మోర్ సంస్థ సి. ఇ. ఓ థామస్ వర్గీ

సీతంపేట, మార్చి 6: ప్రపంచంలోని 25దేశాలలో తమ సూపర్ మార్కెట్లు ఉన్నట్లు మోర్ సంస్థ సి.ఇ.ఓ థామస్ వర్గీ తెలిపారు. రాష్ట్రంలోని వైజాగ్, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ప్రైవేట్ లేబుల్ ప్రోడక్ట్‌ల విక్రయాలను ప్రారంభించిన సందర్భంగా నగరంలోని జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 660సూపర్‌మార్కెట్లను తమ మోర్ సంస్థ నడుపుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో 150 ఉండగా, విశాఖలో 30మోర్ సూపర్ మార్కెట్లు ఉన్నట్లు ఆయన వివరించారు. రోజుకు సుమారు రెండు లక్షల మంది వినియోగదారులు తమ సూపర్ మార్కెట్లల్లో కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సుమారు 10లక్షల మంది వినియోగదారులు తమ సేవాలను ఉపయోగించుకున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులకు అవసరమైన అన్నిరకాల వస్తువులు, నిత్యావసర వస్తువులు తమ సూపర్‌మార్కెట్లలో దొరుకుతాయన్నారు. ఏప్రైల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో తమ సేవాలు వినియోగదారులకు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధి శశిఘామా కూడా పాల్గొన్నారు.